**Eastern Power**
**Distribution Company of A.P. Ltd**
ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ
(An ISO 9001-2008 Certified Company)

Corporate Communication Wing
Seethammadhara, Visakhapatnam-13.
Ph No: 0891-2582110 Cell: 9440812384
Visit us at: www.apeasternpower.com
e-mail: dgm_cc@apeasternpower.com

పత్రికాప్రకటన

# విద్యుత్ పంపిణి రంగంలో మరింత ప్రగతిని సాధించాలి

ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ (ఏపీఈపీడీసీఎల్) విద్యుత్ పంపిణి రంగంలో మరింత ప్రగతిని సాధించాలని రాష్ట్ర ప్రభుత్వ ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సుతీర్థ బట్టాచార్య కోరారు. సంస్థ ప్రగతిని సమీక్షించడానికి బుధవారం ఇక్కడికి వచ్చిన ఆయన కార్పొరేట్ కార్యాలయంలో సీఎండీ,సంస్థ డైరెక్టర్లు, అధికారులతో సమావేశం నిర్వహించారు. విద్యుత్ ప్రసార నష్టాలను తగ్గించడంలో, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్ల విఫలం తగ్గించడంలో సంస్థ దేశంలోనే అందరికి ఆదర్శంగా ఉందని ఆయన అభినందించారు. విద్యుత్ పంపిణి రంగంలో వస్తున్న నూతన సంస్కరణలను అమలుచేయడానికి అధికారులు అందరు సిద్దంగా ఉండాలని ఆయన కోరారు. వినియోగదారులకు సేవలు అందించడంలోనూ ఏపీఈపీడీసీఎల్ ముందుంటుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సంస్థ సీఎండీ అహ్మద్ నదీమ్ సంస్థ సాధిస్తున్న ప్రగతిగురించి వివరించారు. సంస్థ ప్రారంభం నాటికి 25,59,886 మంది ఉన్న విద్యుత్ వినియోగదారులు ప్రస్తుతం 43,48,110 మంది ఉన్నారని ఆయన తెలిపారు. గత మార్చినాటికి 1413 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ నమోదుకాగ ప్రస్తుతం అత్యధికంగా 1714 మెగా వాట్లు నమోదు అయిందని ఆయన తెలిపారు. సంస్థ పరిధిలోని విశాఖపట్నంలో 6.7 లక్షల మందికి సి.ఎఫ్.ఎల్ బల్బులు పంపిణి చేశామని ఆయన తెలిపారు. ఏపీడీఆర్పీ పథకం కింద చేపడుతున్న వివిధ అభివృద్ధికార్యక్రమాలను వివరించారు. సమావేశంలో డైరెక్టర్లు వి.సూర్యనారాయణ, హెచ్.వై.దొర, వై.నారాయణ, పి.హరిప్రసాద్, సీజీఎంలు పి.రామమోహన్, వి.సూర్యణారాయణ రావు, ఏపీ ట్రాన్స్‌కో సి.ఇ., టి.రమేష్, ఎస్.ఇ., (టిఎల్‌సి) సిహెచ్.సురేష్ బాబు, నెడ్ క్యాప్ అధికారులు పాల్గొన్నారు.



ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సంస్థ పనితీరును పర్యవేక్షిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎనర్జీ సుతీర్థ బట్టాచార్య, ప్రగతిని వివరిస్తున్న సీఎండీ అహ్మద్ నదీమ్,ఇతర డైరెక్గర్లు.
(ఈ ఫోటోన ఇ-మెయిల్ చేయడం జరిగింది)

Dy.General Manager-Corporate Communication,
APEPDCL,Corporate Office,Visakhapatnam.

To
All the Bureau Chiefs/ Staff Reporters,
Print and Electronic Media.
Srikakulam,Vizianagaram,Visakhapatnam,East & West
Godavari Districts.

PNo: CCW/APEPDCL/Issued on Date:2-03-11